క్లుప్తంగా

తహసీల్దార్‌గా రాజేశ్‌రెడ్డి



జఫర్‌గఢ్: మండల నూతన తహసీల్దార్‌గా బైరెడ్డి రాజేశ్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ శంకరయ్య స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ కార్యాలయానికి, నాయబ్ తహసీల్దార్ అనిల్‌బాబు దేవురుప్పులకు బదిలీ అయ్యారు. కాగా, శంకరయ్య స్థానంలో తహసీల్దార్‌గా వచ్చిన రాజేష్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించడంతో సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

నాయబ్ తహసీల్దార్‌గా అనిల్‌బాబు



దేవరుప్పుల: మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయ నాయబ్ తహసీల్దార్‌గా అనిల్ బాబు బుధవారం విధుల్లో చేరారు. ప్రస్తుతం ఇక్కడ విధులు నిర్వర్తించిన విజయ్‌కుమార్ తరిగొప్పులకు బదిలీగా జఫర్‌గఢ్ నుంచి అనిల్‌బాబు ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తామన్నారు.

పారిశుద్ధ్య కార్మికుడు రాము మృతి విచారకరం



నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ మున్సిపాలిటీ శానిటేషన్ కార్మికుడైన కొడిశాల రాము మృతి బాధాకరమని స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు నీల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రాత్రి రాము రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ కార్మికులు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. రాము అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో రాము భార్యకు ఉద్యోగం ఇవ్వాలని, రాము కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వారు కోరారు. కాగా, మానవతా దృక్పథంతో మున్సిపల్ కమిషనర్ అందించిన రూ.10వేలను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. సంతాపం తెలిపిన వారిలో మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, మున్సిపాలిటీ వర్కర్ల సంఘం నాయకులు ఉన్నారు.

నేడు ఉచిత స్వర్ణప్రాశన

జనగామ: పుష్యమి నక్షత్రం పురస్కరించుకుని జిల్లా కేంద్రం హైదరాబాద్‌రోడ్డు ఏకశిల బీఈడీ కళాశాల ఎదురుగా ఉన్న వేద ఆయుర్వేదిక్ పంచకర్మ వెల్ నెస్ హాస్పిటల్‌లో నేడు(గురువారం) ఉచిత స్వర్ణ ప్రాశన వేయడం జరుగుతుందని డాక్టర్ అంజిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 0 నుంచి 16 సంవత్సరాల వయస్సు పిల్లకు స్వర్ణ ప్రాశన వేస్తామన్నారు. ప్రతీ నెల దీనిని పిల్లలకు వేయించడంతో మేథోశక్తిని పెంపొందించడంతో పాటు జీర్ణ శక్తి, చర్మకాంతిని మెరుగుపరుస్తుందన్నారు. అలాగే కండరాలు, ఎముకల పటిష్టతకు దోహం చేస్తుందన్నారు. మరిన్ని వివరాల కోసం-9000097686 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

నేడు పట్టణ స్వర్ణకార సంఘం ఎన్నిక

జనగామ రూరల్: పట్టణ స్వర్ణకార సంఘం ఎన్నికలు గురువారం నిర్వహిస్తున్నట్లు ఎన్నికల కన్వీనర్ నారోజు రామేశ్వరాచార్యులు తెలిపారు. బుధవారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సభ్యత్వం ఉన్న స్వర్ణకారులు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఒకే కొమ్మకు రెండురంగుల మందారాలు



పాలకుర్తి: విస్నూరు గ్రామంలో ఒకే కొమ్మకు రెండు రంగుల మందార పువ్వులు విరబూసాయి. నార్లపురం ఐలయ్య ఇంటి ప్రాంగణంలో రెండు రంగుల మందార పువ్వులు పూయడంతో కాలనీవాసులు వచ్చి ఆసక్తిగా తిలకిస్తున్నారు.

పరిశుభ్రత పాటించాలి

బచ్చన్నపేట: వర్షాకాలంలో విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను తప్పకుండా పాటించాలని మండలంలోని ఆదర్శ పాఠశాల బాలికల హాస్టల్ ప్రత్యేక అధికారి గీత సూచించారు. బుధవారం పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాస్టల్ పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వైద్యులు సుచరిత, ఆర్‌బీఎస్‌కే టీం సభ్యులు కృపాకర్, శౌరీస్, ఏఎన్‌ఎం కవిత, ఆశవర్కర్ కవిత, కేర్‌టేకర్, వార్డెన్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాలనీల్లో బురద.. రోడ్లపై మురుగు



జ్యోతినగర్ కాలనీలో బురదమయమైన రోడ్డు



ధర్మకంచ కేజీబీవీ పక్క వీధిలో కాల్వ నిండి ప్రవహిస్తున్న మురుగునీరు



భవానీనగర్ రోడ్డు పక్కనే పేరుకుపోయిన చెత్తాచెదారం

రెండు రోజులుగా కురుస్తున్న మోస్తారు వర్షంతో పట్టణంలోని కాలనీలు బురదమయంగా మారగా, ప్రధాన వీధుల్లో మురికి నీరు ముంచెత్తడంతో దుర్గంధ భరితంగా మారిపోయింది. పలు కాలనీలు సీసీ రోడ్లకు నోచుకోక పోవడంతో మట్టిరోడ్లు గుంతల మయంగా మారి ప్రజల పాలిట ప్రమాద భరితంగా మారుతున్నాయి. డ్రెయినేజీలు చెత్తతో నిండిపోగా, వరద నీరు ముందుకు వెళ్లలేని పరిస్థితుల్లో ఒకేచోట నిల్వడంతో కాలనీ వాసులకు ఇబ్బందులు తప్పడం లేదు. చెత్త రోడ్డుపైనే డంప్ చేయడంతో వానకు తడిసి దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ఆర్టీసీ బస్టాండ్‌లో రవదారిలో నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. –జనగామ



బస్టాండ్‌లో నిలిచిన వర్షపు నీరు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



ఆస్పత్రి తనిఖీలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సుధీర్

కొడకండ్ల: ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతీఒక్కరు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సుధీర్ అన్నారు. బుధవారం మొండ్రాయి సబ్‌సెంటర్‌లో వ్యాక్సినేషన్‌ను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. పిల్లలకు నిర్దేశించిన ప్రకారం క్రమం తప్పకుండా తల్లిదండ్రులు టీకాలు వేయించాలని, పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించి వ్యాధులు దరి చేరకుండా జాగ్రత్త వహించాలన్నారు. అలాగే దోమలు వ్యాప్తి చెందకుండా, మరుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. వైద్యాధికారి హరికృష్ణ, డాక్టర్ స్నేహలత, ఎఎన్‌ఎంలు కల్యాణి, చైతన్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి



సభ్యత్వాన్ని ప్రారంభిస్తున్న మహిపాల్‌రెడ్డి

జఫర్‌గఢ్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు, డీఏలను వెంటనే విడుదల చేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొల్ల మహిపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మంపేట, ఉప్పుగల్లు, కూనూర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు సీతారామయ్య, రామారావు, మిరియాల రమేష్, కుందూరు సుధాకర్, సోమయ్య, తౌటం వెంకటేశ్వర్లు, మహిళ అధ్యక్షులు త్రివేణి, శోభారాణి, శివరాణి పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



జనగామ రూరల్: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

జనగామ రూరల్: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించి పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని యూఎస్‌పీసీ రాష్ట్ర బాధ్యుడు డి.శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి మూడుదశల పోరాట కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ హుస్సేన్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఇప్ప రామ్ రెడ్డి, ఎ.రాజారెడ్డి, బి.శ్రీధర్, చాడ రవి, శ్రీహరి, శ్రీనివాస్, చొక్కయ్య, వజ్రయ్య పాల్గొన్నారు.

చిల్పూరు: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో మండల నాయబ్ తహసీల్దార్, ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా బత్తుల విజయ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు, ఉపాధ్యాయులు మంగు జయప్రకాష్, దాసరి గోవర్ధన్, సంపత్, దూడయ్య, శ్రీనివాస్, రాజు, వెంకటయ్య, సుధాకర్, దేవ్‌సింగ్, రమేష్, రవీంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి

పాలకుర్తిటౌన్: అన్ని కేడర్ల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని యూఎస్‌పీసీ జిల్లా స్టీరింగ్ కమిటీ ప్రతినిధులు ఎండీ షరీఫ్, ఇమ్మడి అశోక్‌లు కోరారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ ప్రతినిధులు తోట వెంకటేశ్వర్లు, నీలకంఠం, బాబయ్య, రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సూర్యప్రకాష్‌లు పాల్గొన్నారు.

కొడకండ్ల: ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయడంతో పాటు పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని యూఎస్‌పీసీ నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం డిప్యూటీ తహసీల్దార్ పద్మజకు వారు వినతిపత్రం సమర్పించారు. టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్.ఎన్.రాజు, కార్యదర్శి వెంకన్న, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటాద్రి, సత్యనారాయణ, సోమయ్య, ప్రభాకర్, మొయినోద్దీన్, ఉప్పలయ్య, సుధాకర్, రామనాథం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి

- జీజేపీ జిల్లా అధ్యక్షుడు రమేశ్



జనగామ రూరల్: మాట్లాడుతున్న రమేశ్

జనగామ రూరల్/పాలకుర్తిటౌన్/దేవరుప్పుల: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తాచాటాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో, పాలకుర్తి, దేవరుప్పులలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. సమావేశాల్లో జిల్లా ఉపాధ్యక్షుడు మార్క ఉపేందర్ గౌడ్, జిల్లా కార్యదర్శి సరికొండ భాస్కర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్, ప్రధాన కార్యదర్శి రమేశ్, నవీన్ కుమార్ జంపన్న, మారం రవికుమార్, బస్వ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: స్థానిక సంస్థ ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీనివాస్ గార్డెన్‌లో మండల అధ్యక్షుడు బంగారు మహేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బేజాడి సిద్దులు, దొంతుల చంద్రమౌళి, రాపెల్లి చక్రపాణి, నాగేష్, చిరంజీవి, జలేందర్, శ్రీకాంత్‌రెడి పాల్గొన్నారు.

స్థానికంలో పోటీకి సన్నద్ధం కావాలి

రఘునాథపల్లి: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేసేందుకు కార్యకర్తలు, నాయకులు సన్నద్ధం కావాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఆర్యవైశభవన్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్వగూరి ప్రభాకర్, పడకంటి రవీందర్, తుమ్మలపల్లి సోమేశ్వర్, దైతల రంజిత్ పాల్గొన్నారు.

తరిగొప్పుల: రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్ యాదవ్ అన్నారు. మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ అధ్యక్షతన మండలకేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ఎన్నికలకు సన్నద్ధం కావాలని కార్యకర్తలకు సూచించారు.

నర్మెట: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తాచాటాలని రాష్ట్ర నాయకుడు అంకుగారి శ్రీధర్ రెడ్డి అన్నారు. మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వినాయక గార్డెన్స్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న శివరాజ్ యాదవ్

జనగామ రూరల్: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. బుధవారం మండలం శామీర్ పేట గ్రామంలో జీపీ కార్యాలయంలో కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న, నాయకులు సర్వల నర్సింగరావు లింగాల నర్సిరెడ్డి, మెరుగు బాలరాజ్, నిమ్మతి మహేందర్ రెడ్డి, గానిపాక మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ కేంద్రాల్లో ఆపరేటర్ల వసూళ్లు

- కేంద్రానికి రూ 1,000 చొప్పున తీసుకున్న వైనం
- యూపీఐ పేమెంట్లు బహిర్గతం చేసిన కమిటీ సభ్యులు

రఘునాథపల్లి: ఐకేపీ కేంద్రాల రీ కన్సిలేషన్ కోసం పౌరసరఫరాల శాఖ జిల్లా కార్యాలయంలోని ఆపరేటర్లు డబ్బులు అడుగుతున్నారని జిల్లా ధాన్యం కొనుగోలు కేంద్రం కమిటీ సభ్యులు పేర్కొన్నారు. పలు కేంద్రాల నిర్వాహకులు యూపీఐ ద్వారా డబ్బులు పంపిన ఆధారాలను వారు బుధవారం బహిర్గతం చేశారు. ఐకేపీ ఆధ్వర్యంలో జిల్లాలో 120 ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించారు. ఈ కేంద్రాల్లో పని చేస్తున్న బుక్ కీపర్లు జిల్లా కార్యాలయంలోని రీ కన్సిలేషన్ కోసం హాజరైన సందర్భంగా ఖర్చుల నిమిత్తమంటు అక్కడి అపరేటర్లు ఒక్కో కేంద్రం నుంచి రూ.1,000 వసూలు చేశారన్నారు. డబ్బులు పంపకుంటే రికార్డులేషన్ చేయమని ఇబ్బందులకు గురిచేశారని వాపోయారు. ఎంతో కష్టపడి పని చేసిన తమ నుంచి లంచం తీసుకున్న వారిపై తగు చర్యలు తీసుకుని తిరిగి తమ డబ్బులు ఇప్పించాలని కోరారు.

ఎంపీ చామల జన్మదిన వేడుకలు



జనగామ: జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు



ఎంపీని సన్మానిస్తున్న అభిగౌడ్

జనగామ/జనగామ రూరల్/బచ్చన్నపేట/నర్మెట: జిల్లా వ్యాప్తంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కాగా, ఎంపీని ఆయన నివాసంలో ఆర్టీఏ సభ్యుడు సీహెచ్ అభిగౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. అలాగే కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



జఫర్‌గఢ్: బంద్ నిర్వహిస్తున్న నాయకులు

సాక్షి నెట్‌వర్క్: రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యాలయాల్లో కనీస వసతులు కల్పించాలని, విద్యార్థులకు ఉచిత బస్సుపాసులు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందజేయాలని, అలాగే విద్యాశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. బంద్‌లో పలు విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

తరిగొప్పుల: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి రాణా ప్రతాప్ సూచించారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశాల మేరకు మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను తహసీల్దార్ మొగుళ్ల మహిపాల్‌రెడ్డితో కలిసి బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగది, స్టోర్ రూంను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో డీటీ మందాడపు రామారావు, ఆర్ఐ ఆంధ్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం వడ్డించాలి

బచ్చన్నపేట: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం వడ్డించాలని తహసీల్దార్ రామానుజాచారి అన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీటీ శంకర్, ఎంఆర్ఐలు వంశీకృష్ణ, మున్వర్, ప్రిన్సిపాళ్లు భారతిదేవి, గీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేజీబీవీలో తనిఖీ

కొడకండ్ల: మండలకేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాల, కళాశాలను బుధవారం తహసీల్దార్ కోల చంద్రమోహన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి, బియ్యం, కూరగాయలు, భోజనాన్ని పతనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెను ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిబ్బందికి ఎస్‌ఓ జ్యోతి, సిబ్బంది ఉన్నారు.

విజయవంతం చేయాలి

జఫర్‌గఢ్: ఈనెల 26న పాలకుర్తిలో నిర్వహించనున్న తెలంగాణ మత్స్యకార్మిక సంఘం జిల్లా మూడవ మహాసభను విజయవంతం చేయాలని మత్స్యకారుల సంఘం నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో మహాసభలకు సంబంధించి కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. నాయకులు సోమ నర్సయ్య, అన్నెబోయిన సంపత్, బాషబోయిన సుధాకర్, అనిల్, కాట కృష్ణ, కుక్కల సారంగం, సందీప్ పాల్గొన్నారు.

నట్టల నివారణ మందు పంపిణీ చేయండి

చిల్పూరు: గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయాలని జీఎంపీఎస్ మండల అధ్యక్షుడు దోకి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో బుధవారం నాయబ్ తహసీల్దార్ బత్తుల విజయ్‌కుమార్‌కు

సంక్షిప్త సమాచారం

ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పశువైద్యశాలలో మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. కార్యక్రమంలో రాజశేఖర్, రమేష్, శ్రవణ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో చికిత్సతో దీర్ఘకాలిక వ్యాధులు దూరం

దేవరుప్పుల: సకాలంలో వైద్యచికిత్సలు చేసుకుంటే పలు దీర్ఘకాలిక వ్యాధులు దరికి చేరవని మండల వైద్యాధికారి రవితేజ సూచించారు. బుధవారం టీబీ ముక్త్ భారత్ వైద్య శిబిరం, జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సూచన మేరకు చిన్నమడూర్ గ్రామంలో టీబీ, ఇతర ఆరోగ్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొగుళ్ల హరీష్ ఆధ్వర్యంలో టీబీ రోగులకు న్యూట్రీషన్ కిట్లు, పండ్లు అందజేశారు. డాక్టర్ మనోజ్ కుమార్, సూపర్‌వైజర్ దయమని, విజయ పద్మ శ్రీ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకోవాలి

పాలకుర్తిటౌన్: పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మానవ మనుగడ సాధ్యమని ఎంఈఓ పోతుగంటి నర్సయ్య తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ మొక్కలు నాటారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చిదురాల శ్రీనివాస్, ఉపాధ్యాయుడు శ్రీనివాస్, స్థానికులు పాల్గొన్నారు.

బ్రిడ్జిలు నిర్మించాలి

జనగామ రూరల్: గానుగుపహాడ్, చిటకోడూర్ బ్రిడ్జిలు నిర్మించాలని బ్రిడ్జి నిర్మాణాల సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ కోరారు. ఈ మేరకు ఈనెల 27వ తేదీన కలెక్టరేట్ ఎదుట బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలని తలపెట్టిన రిలే నిరాహార దీక్షకు సంబంధించిన కరపత్రాలను బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆయన ఆవిష్కరించారు. ఆటో డ్రైవర్లు బండి కరుణాకర్, యాకూబ్, గుర్రం ఆగయ్య, అఫ్జల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

టై, బెల్టులు, ఐడీ కార్డుల పంపిణీ

జనగామ రూరల్: యశ్వంతపూర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ చరణ్ ఆధ్వర్యంలో బుధవారం టై, బెల్టులు, ఐడీ కార్డులు పంపిణీ చేశారు. ప్రతినిధులు అబ్బాస్, రాజేష్, హెచ్‌ఎంలు వంగాల దివాకర్ రెడ్డి,గండి ప్రవీణ్ కుమార్, కట్ట కృష్ణ, గడ్డం నాగేష్, గడ్డం శ్రీనివాస్, కట్ట ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

చిల్పూరు: పల్లగుట్ట గ్రామానికి చెందిన ఎలకంటి యాదగిరి అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు గ్రామ నాయకుల ద్వారా రూ. 5 వేలు పంపగా పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తేవాలి

దేవరుప్పుల: సకల సౌకర్యాలతో ఉచిత విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం వచ్చేలా విద్యార్థులు ఇష్టపడి చదువాలని నీలారపు వెంకన్న సూచించారు. బుధవారం సింగరాజుపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆయన ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను అందజేశారు. ఉపాధ్యాయులు మాధవి, చైతన్య, సునీత, శ్రావణి, కంసాని ఉపేందర్ రెడ్డి, రాజమల్లు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత

పాలకుర్తి: మండలంలోని ఎల్లరాయని తొర్రూరు గ్రామానికి చెందిన పసులాది సోమయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, బుధవారం ఉపాధ్యాయుడు చిదిరాల శ్రీనివాస్ పంపించిన నిత్యావసర సరుకులను అమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, కోశాధికారి ఒర్రె కుమారస్వామి, ఇరుగు నర్సింహులు పాల్గొన్నారు.

సన్మానం

రఘునాథపల్లి: వెల్ది తాజా మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్.. హరియాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా ఈ నెల 21న ముచ్చర్ల సత్తన్న పురస్కారం అందుకున్న సందర్భంగా మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామస్తులు శాలువాలతో సత్కరించారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పోకల శ్రీనివాస్, చింత నరేష్, మేడిపల్లి నరేష్, జోగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీకే విక్రయించాలి

తరిగొప్పుల: రైతులకు యూరియా అందుబాటులో ఉండేలా చూడాలని, ఎమ్మార్పీకే విక్రయించాలని తహసీల్దార్ మొగుళ్ల మహిపాల్‌రెడ్డి సూచించారు. మండలకేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను డిప్యూటీ తహసీల్దార్ మందాడపు రామారావుతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. మండల వ్యవసాయ అధికారి మన్నోహిత్ విక్రమరావ్, ఆర్ఐ ఆంధ్రయ్య, ఏఈఓలు ప్రవళిక ఉన్నారు.

మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఘన స్వాగతం



ప్రేమలతారెడ్డిని పరామర్శిస్తున్న హరీశ్‌రావు

జనగామ: హనుమకొండ జిల్లా వేలేరు మండలం మల్లికుదుర్లలో మాజీ జెడ్పీటీసీ కుటుంబాన్ని పరామర్శించడానికి హైదరాబాద్ నుంచి వెళ్తున్న మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు జనగామ మండలం పెంబర్తి కాకతీయ కళాతోరణం వద్ద బుధవారం బీఆర్‌ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ బాల్దె విజయసిద్ధిలింగం, మాజీ ఎంపీపీలు మేకల కలింగరాజు, భైరగోని యాదగిరి, నాయకులు తదితరులు ఉన్నారు. అలాగే జనగామ పురపాలిక మాజీ చైర్‌పర్సన్ ప్రేమలతారెడ్డికి ఇటీవల మోకాలి శస్త్ర చికిత్స జరగగా.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డితో కలిసి హరీశ్‌రావు ఆమెను పరామర్శించారు. వేలేరు మండలానికి వెళ్తున్న హరీశ్‌రావుకు బుధవారం చిన్నపెండ్యాల గ్రామ బస్‌స్టేజీ వద్ద మాజీ ఎమ్మెల్యే రాజయ్య ఆధ్వర్యంలో నాయకులు ఘనస్వాగతం పలికారు. ఎడవెల్లి కృష్ణారెడ్డి, జనగామ యాదగిరి, తాళ్లపల్లి క్రాంతికుమార్, బత్తుల రాజన్ బాబు, తదితరులు ఉన్నారు.

మెరుగైన విద్యుత్ అందించడమే లక్ష్యం



సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న డీఈ తదితరులు

దేవరుప్పుల: వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యమని డీఈ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని సింగరాజుపల్లి సబ్‌స్టేషన్ నుంచి చిన్నమడూరుకు రూ.68 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రత్యేక 33 కేవీ లైన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉచిత విద్యుత్ సజావుగానే ఇస్తూనే లోవోల్టేజీ సమస్య రాకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. మిగతా రంగాల వినియోగదా రులు సకాలంలో బిల్లులు చెల్లిస్తూ సంస్థ అభ్యున్నతికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌ఈ డీఈ విజయ్‌కుమార్, ఏడీఈ అనిల్‌కుమార్, ఏఈలు నరసింహులు, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.